కాబోయే వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కాబోయే వధూవరులు పూజిత-చైతన్యలకు తన ఆశీస్సులు అందజేశారు. హైదరాబాద్ నార్సింగిలోని అడ్రెస్ కన్వెన్షన్ హాలులో బుధవారం జరిగిన వీరి నిశ్చితార్థానికి ఎంపీ రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్, సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, హరిప్రసాద్,మాదాల రవి తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి,పుష్పగుచ్ఛమిచ్చి కాబోయే వధూవరులు పూజిత-చైతన్యలను ఆశీర్వదించారు.

ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి ఎర్రబెల్లితో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి నూతన వధూవరులు నవీన్ రాజ్-గీతాంజలిలకు ఆశీస్సులు అందజేశారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కీసర భోగారం రోడ్డులో ఉన్న మేఘన కన్వెన్షన్ హాలులో బుధవారం రాత్రి నవీన్ రాజ్-గీతాంజలిల పెళ్లి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి దయాకర్ రావులు అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యం

జిల్లా కేంద్రంలో రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 13 : రానున్న స్థానిక సంస్థల బలోపేతం కోసమే రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. బుధవారం భద్రాద్రి జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్లో డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షతన, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కోఆర్డినేటర్ గంట వినయ్ ముఖ్య అతిథిగా జరిగిన పార్టీ ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసినప్పుడే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీస్, టీపీసీసీ మెంబర్స్, గ్రంధాలయ చైర్మన్, యూత్ జిల్లా అధ్యక్షులు, మహిళా జిల్లా అధ్యక్షురాలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, ఎస్సీ, ఎస్టీ ఓబీసీ, మైనార్టీ సెల్ జిల్లా, టౌన్, మండల అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొన్నారు.

పేదలకుఅండగా తొర్రూరు సేవాతరుణి

తొర్రూరు, ఆగస్ట్ 13 వాయిస్ టుడే : పేద విద్యార్థులకు, అవసరార్థులకు లయన్స్ క్లబ్ ఆప్ తొర్రూరు సేవా తరుణి అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి అన్నారు.బుధవారం మాట్లాడుతూ తొర్రూరు మండలం తో పాటు వివిధ మండలాల్లో సేవా తరుణి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాజాగా తుమ్మూరు కావ్య రెడ్డి సహకారంతో 1 నుంచి 10వ తరగతి వరకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన సుమారు 2 లక్షల విలువ గల బ్రెయిలీ మెటీరియల్ ను అంధ విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య, ఎఫ్ విడిజి సుధాకర్ రెడ్డిల చేతుల మీదుగా అందించినట్టు తెలిపారు. సేవా తరుణి ఆధ్వర్యంలో చేస్తున్న ప్రతి ఒక్క కార్యక్రమం చాలా విలువైందన్నారు.అవసరార్థులను గమనించి వారి అవసరాలు తీరుస్తున్నామని,ఇలాంటి సేవా కార్యక్రమాలను పర్మినెంట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరుగుతుందన్నారు.సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోండి

తొర్రూరు, ఆగస్ట్ 13 వాయిస్ టుడే : తొర్రూర్ డివిజన్ లో స్థానిక పట్టణ మున్సిపల్ కేంద్రంలో ఇటీవల తొమ్మిదో తారీఖు ఆరో వార్డు అంబేద్కర్ నగర్ కు చెందిన మంగళపల్లి పెంటయ్య తండ్రి ముత్తయ్య వారి కూలి చేసుకుంటూ టెంట్ హౌస్ లో పనిచేసుకుంటూ తొమ్మిదో తారీకు ఆగస్టు 09.తారీకు ఉదయం 9:20 నిమిషాలకు టెంటు వేస్తున్న క్రమంలో 33 కెవి లైన్ పక్కన ఉండడంతో హై వోల్టేజ్ పవర్ తో బాడీ మొత్తము 97% కాలిపోవడం జరిగింది వెంటనే వరంగల్ జిల్లా ఎంజీఎం హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ 13 తారీకు ఉదయము 3.24. నిమిషాలకు మృతి చెందడం జరిగింది, సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఏఈ గారు డిఈ గారు మున్సిపాలిటీ సిబ్బంది స్పందించి వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలన చేసి జాగ్రత్తలు తీసుకొని చర్యలు చేపట్టాలని అన్నారు అనంతరం, సంబంధిత అధికారులు డి ఈ రవి ఏఈ చలపతిరావు, తెలియజేసి వారి కుటుంబ పరిస్థితుల గురించి తెలియజేసి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని ఈరోజు వారి సంబంధిత కార్యాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్, వారి చిన్న కుమారుడు సూరి, రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య, అడ్వకేట్ ధర్మారం శ్రీధర్, మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు గాదే కృష్ణ, మాజీ ఎంపిటిసి ఆశయ్య , వెంకన్న, శేఖర్,నాగరాజు, దయాకర్, పళ్ళ నాగరాజు, రామచందర్, చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు శంతను-తేజస్వి త్రిపురాంబికలకు ఆశీస్సులు అందజేశారు.ప్రముఖ న్యాయవాది, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమ భరత్ కుమార్ -పద్మ దంపతుల కుమారుడు శంతను పెళ్లి పసుమర్తి అంబికా లక్ష్మీనర్సింహా ప్రసాద్-శోభారాణి దంపతుల కుమార్తె తేజస్వి త్రిపురాంబికతో బుధవారం ఘనంగా జరిగింది. శామీర్ పేట ఏస్ఏన్ఆర్ పుష్ప కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర,మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,వీ.శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ ఏల్.రమణ,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛమిచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,చందు జనార్థన్, జెన్నాయికోడే జగన్మోహన్ తదితరులు ఉన్నారు.

మత్తును చిత్తుచేసే నషా ముక్తి భారత్‌అభియాన్

మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్

తొర్రూరు, ఆగస్ట్ 13 వాయిస్ టుడే : నషాముక్తి భారత్ అభియాన్ లో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వక్కల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో సిడిపిఓ కమలాదేవి నషా ముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు యువత బానిసలై పోతున్నారని ముఖ్యంగా ఎక్కువ శాతం విద్యార్థుల్లో ఎక్కువగా ఉంటుందని కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు దేశంలో మాదకద్రవ్య వినియోగదారుల సంఖ్య ఆరు కోట్లకు పైగా ఉందని వీళ్ళు ఎక్కువమంది 10 నుంచి 17 సంవత్సరముల వయస్సు వారే మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి దేశవ్యాప్తంగా 500 స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సాయం అందిస్తోందని ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే ఈ రుగ్మతను నివారించగలమన్న ఆలోచనతో నష ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో మొదలైందని అన్నారు. మత్తు బాధితులకు సరికొత్త జీవితాన్ని అందించడానికి తెలుగు రాష్ట్రాల్లో సుమారు 100 డి అడిక్షన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని మరకత ద్రవ్యాలు తీసుకుంటే వ్యసన త్వరలో విచిత్ర అనుభూతులు కలుగుతుంటాయని మొదట్లో ఆనందం కలుగుతుందని రాను రాను శరీరం ఈ ప్రభావం తట్టుకోలేదని మునుపటిలా సంతోషం ఆనందం కలగవని అందువల్ల మరింత ఎక్కువ మోతాదులో తీసుకోవాలని కోరిక కలుగుతుందని కొంతకాలానికి అది కూడా చాలదని రాను రాను మోతాదు పెరిగిపోయి మెదడులోని నాడీ కణాల్లో మార్పులు వస్తాయి చివరికి మాదకద్రవ్యాలు లేకపోతే ఉండలేని దీనస్థితి వస్తుందని ఈ పరిస్థితుల్లో భారతదేశాన్ని మాటక ద్రవ్య రైతు సమాజంగా తీర్చిదిద్దాలని నశముక్తి భారత అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అన్నారు మత్తుకు బానిసలైన వారిని ఇలాగో కష్టపడి ఈ కేంద్రాలకు తీసుకువస్తే మూడు నెలలపాటు చికిత్సలు వైద్య పరీక్షలు హిమోగ్లోబిన్ శాతం కాలేయం మూత్రపిండాల పనితీరు మానసిక స్థితిని పరిశీలిస్తారని క్షయ కామెర్లు సోకవమోనని పరిశీలిస్తారు ఆ తర్వాత నాలుగు రోజులు సోషల్ వర్కర్లు సైక్రియాటిస్టులు డాక్టర్లు కౌన్సిలింగ్ ఇస్తారని ఒకసారి మత్తు అలవాటు మానిపించడంతో చేతులు వనకడం కోపతాపాలు ప్రదర్శించడం ఇంతగా ప్రవర్తించడం బాధితులు చేస్తుంటారని ఈ సమయంలో యాంటీ టాక్సికేషన్ మందులు అందిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సమర?నం వార్డ్ ఆఫీసర్లు పట్టాభి. కిరణ్. లావణ్య. ఉపేంద్ర. ముస్తఫా. శ్రీకాంత్ ఉపేందర్. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీరెడ్డిని కలిసిన నూతన మసీదు కమిటీసభ్యులు

తొర్రూరు, ఆగస్ట్ 13 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ని తొర్రూర్ జమా మసీద్ నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్ప పుచ్చంతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీమ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్, కోశాధికారి గౌస్ మొహినుద్దీన్, కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం ల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని, తొర్రూరులోని ముస్లిం కమ్యూనిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ముస్లింల అభ్యున్నతికి తమ సహకారం ఎప్పటికి ఉంటుందని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు మహమ్మద్ మౌలానా పాషా, యం డి షబ్బీర్ అలీ, ఎండి యాకూబ్ పాషా, ఎస్ డి చాంద్ పాషా, ఎండీ యాకుబ్, ఎండి ఎజాస్, ఎండి గని, మహమ్మద్ ఇస్లాం,గుంశావలి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశ సార్వభౌమత్వం, ఆత్మగౌరవానికి ప్రతీక మన మువ్వన్నెల జెండా

జమ్మికుంట ఆగస్టు 13 (వాయిస్ టుడే): దేశ భక్తికి, సమగ్రతకు, జాతీయ భావానికి, ఐక్యతకు కూడా ప్రతిబింబం ఈ మూడు రంగుల జెండా, దేశ ప్రజలందరినీ ఒక తాటిపైకి తెచ్చేందుకు త్రివర్ణ పతాకాన్ని మించిన సాధనం ఏముంటుందని, అందుకే మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత మూడు సంవత్సరాలు కిందట 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా పేరిట దేశంలోని ప్రతి పౌరుడు తమ ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేసి దేశ భక్తిని చాటాలని ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని పట్టణ బి జె పి అధ్యక్షుడు కొలకని రాజు తెలిపారు.

సీతారాం ఏచూరి విప్లవ ధ్రువతార

సిపిఐ (యం)పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి

హుజూర్ నగర్ ఆగస్టు 13 (వాయిస్ టుడే ప్రతినిధి): సీతారాం ఏచూరి ప్రపంచ కమ్యూనిస్టు దేశాలకే ఒక విప్లవ ధ్రువతార లాంటివాడని సిపిఐ(యం)పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు.ఏచూరి జన్మదిన అయినా ఈనెల 12 నుండి సెప్టెంబర్ 11 వర్ధంతి వరకు నెల రోజులపాటు జరిగే వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా బుధవారం హుజూర్ నగర్ పార్టీ కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ చిన్నతనం నుండే మార్క్సిజాన్ని పునికి పుచ్చుకొని, విద్యార్థి సంఘము దశ నుండి యువజన సంఘం నాయకునిగా, చివరకు సిపిఐ(యం)అఖిల భారత ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగిన మహానేత అని కొనియాడారు.ఈ దేశంలో మార్క్సిస్టుల పాత్ర పై అనేక ప్రసంగాలు చేసి,పార్లమెంట్లో సైతం రాజ్యసభ సభ్యునిగా తనదైన శైలిలో మతంపై, మార్క్సిజంపై అంబేద్కర్ ఇజంపై, రాజ్యాంగంపై అనేక సూచనలు, సలహాలు ఇచ్చిన గొప్ప పార్లమెంటరేటియన్ అన్నారు. అనేక కమ్యూనిస్టు దేశాల్లో కమ్యూనిస్టుల ఔన్నత్యానికి ఆయన చూపిన చొరవ మర్చిపోలేనిది అన్నారు శ్రీలంకలో సైతం గతంలో ప్రభుత్వ ఏర్పాట్లు కీలకమైన పాత్ర పోషించారన్నారు. నేటి శ్రీలంక ప్రధాని దిసనాయకేకు ఏచూరి ప్రియమైన నాయకుడన్నారు.ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు ప్రతి కార్యకర్త నికరమైన రాజీలేని పోరాటాలు సాగించాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వాసనబోయిన హుస్సేన్, పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు శీలం శ్రీను,తుమ్మకొమ్మయోన, చిన్నం వీరమల్లు,ఎలకా సోమయ్య గౌడ్,నర్సింగ్ లింగమ్మ,పార్టీ పట్టణ కమిటీ సభ్యులు శీలం వెంకన్న,పాశం వీరబాబు,మీసాల వీరబాబు,పంగా వెంకటి, చింతకాయల మల్లయ్య, చింతకాయల పర్వతాలు,ఇంటి తిరపయ్య,దుగ్గి వేణు ముసిని శంబయ, ఇందిరాల నరేష్,శీలం సావిత్రి,కిషోర్,వెంకటేష్ నాయక్, షేక్ కాసిం,కొప్పుల నాగమ్మ,పిట్టల నాగేశ్వరరావు,బత్తిని అక్కమ్మ,తురక తిరుపతమ్మ,దాసరి సుభద్ర, వెంకన్న,కృష్ణా సైదా తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌లో విద్యుత్ అధికారుల తనిఖీలు

నాగార్జునసాగర్ ఆగస్టు 13: విద్యుత్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బుధవారము నాగార్జునసాగర్ లోని పైలన్ కాలనీ,హిల్ కాలనీ,లో విద్యుత్ అధికారులు,ఇంటింటికి తిరిగి,తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ విద్యుత్ వినియోగించి విద్యుత్ బిల్లులు విద్యుత్ బిల్లులుచెల్లించన వారిని, విద్యుత్ వినియోగించుకోకుండా నిరుపయోగంగా ఉన్న వాటిని తనిఖీ చేసి వారి వద్ద నుంచి విద్యుత్ బకాయిలను జమ చేయడం,పూర్తిగా ఉపయోగములో లేని విద్యుత్ మీటర్లను,విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు,మరల వినియోగదారుల అవసరాలకు, మేరకు విద్యుత్ అధికారులను సంప్రదించి విద్యుత్ మీటర్ ను వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జే ఓ,పాండురంగ,జే ఓ,పాండురంగ,జే ఓ,రాము,యూడీసీ వెంకటేశ్వర్లు,కోటయ్య,ఎల్దిసి,చిన్నారావు, సురేష్,రాము,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

హయత్ నగర్ ఎస్ ఎచ్ ఓ పల్స నాగరాజు గౌడ్

ఎల్ బి నగర్ ఆగష్టు 13 (వాయిస్ టుడే): 72 గంటలు భారీ వర్షం వస్తుందని వాతావరణ శాఖ అధికారులు సూచించడంతో ప్రజలు అప్రమత్తం కావాలని హయత్ నగర్ ఎస్ ఎచ్ ఓ పల్స నాగరాజు గౌడ్ ప్రజలకు సూచించారు లోతట్టు పరివాహక ప్రాంతాల్లో నివసించే వారు తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళాల్సిందిగా ప్రజలను కోరారు. శిదిలావస్థలో ఉన్న భవనాలు, ఇండ్లలో సైతం నివసించే వారు తరలి వెళ్ళాల్సింది గా కోరారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

డాక్టర్ శ్రీధర్ సుమన్ డి ఐ ఈ ఓ వరంగల్

వరంగల్ (వాయిస్ టుడే) ఆగష్టు 13: నగరం లో ఏవివి మాల్ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం మత్తు పదార్థాల కు వ్యతిరేకంగా "నష ముక్త్ భారత్" అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ సుమన్ హాజరైనారు. కార్యక్రమం విద్యార్థులను ఉద్దేశించి అయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని తద్వారా తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో, పట్టుదలతో, లక్ష్యం సాధించి ఉన్నత పౌరులుగా ఎదగాలని అన్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ భూజేందర్ రెడ్డి ఎన్ఎస్ఎస్ అధికారి కోడి మాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ వి వి కళాశాల విద్యార్థులు అన్నిరంగంలో ముందుంటారని ముఖ్యంగా సమాజ రుగ్మతలపై ప్రజలకు చైతన్య, అవగాహన కార్యక్రమాలు కలిగిస్తారని ఈ "నష ముక్తు భారత్ "లో మా విద్యార్థులు పాల్గొని చుట్టుపక్కల వారికి కూడా మత్తు పదార్థాల యొక్క అనర్థాలను తెలియజెప్పి ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినచో కలిగినచో వారి యొక్క ఇన్ఫర్మేషన్ స్థానిక అధికారులకు తెలియజేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డ్రగ్ వ్యతిరేక పోస్టులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టరే ఎస్ అనిత ,సంజీవ, డాక్టర్ శ్రీధర్ ,సప్న ,డాక్టర్ బి గోపి విద్యార్థులు సన, సహిస్తా, దేవిశ్రీప్రసాద్, సాకేత్, నవ్య, రాజకుమార్ ,చిరంజీవి, దస్తగిరి, సాత్విక్, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.